

2లో..


బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం , 21 ఫిబ్రవరి -2025 balagamtv100@gmail.com పేజీలు-4






2లో..

# వరుస పేలుళ్లతో వణికిన ఇజ్రాయెల్- బీభత్సం..!!

హైదరాబాద్-గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులపై సుదీర్ఘకాలం పాటు వరుసబెట్టి దాడులు సాగించిన ఇజ్రాయెల్‌లో భారీ పేలుళ్లు సంభవించాయి. గంటల వ్యవధిలో మొత్తం మూడు బస్సుల్లో సంభవించిన ఈ పేలుడు ఘటనలతో ఆ దేశం ఉలిక్కిపడింది. హైఅలర్ట్ ప్రకటించింది. ఇజ్రాయెల్ కాలమానం ప్రకారం గురువారం రాత్రి బట్ యామ్ సిటీలో ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ పేలుళ్ల వల్ల ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదు గానీ భద్రతపరంగా అనేక అనుమానాలకు తెర తీసింది. దీన్ని ఉగ్రవాద చర్యగా అభివర్ణించింది ఇజ్రాయెల్. దీని వెనుక పాలస్తీనా టెర్రరిస్టులు ఉండొచ్చని పేర్కొంది. ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు భద్రత సమావేశం నిర్వహిస్తోన్న సమయంలోనే పేలుళ్లు సంభవించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఘటనపై రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రాథమిక నివేదిక ఆధారంగా దీన్ని ఉగ్రవాద దాడిగా అనుమానిస్తోన్నామని అన్నారు. బట్ యామ్ సిటీలో మొత్తం అయిదు బస్సుల్లో భారీ పరిమాణంలో పేలుడు పదార్థాలను ఉంచారని, రిమోట్ ద్వారా వాటిని పేల్చివేసినట్లు పోలీసులు



ప్రాథమికంగా నిర్ధారించారు. మొత్తం అయిదు బస్సుల్లో పేలుడు పదార్థాలను గుర్తించామని తెలిపారు. మూడింట్లో అమర్చినవి పేలిపోయాయని, మరో రెండింట్లో ఉన్న బాంబులను నిర్వీర్యం చేస్తుండగా పేలుడు సంభవించినట్లు చెప్పారు. పేలుడు కోసం ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌పోజ్డ్ డివైజ్‌ను వినియోగించినట్లు బట్ యామ్ పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఆయా బస్సుల్లో ఎవరూ లేకపోవడం వల్ల భారీగా ప్రాణనష్టం తప్పింది. ఈ దాడి పట్ల ప్రధానమంత్రి కార్యాలయం స్పందించింది. దీన్ని తీవ్రమైన ఘటనగా భావిస్తోన్నామని తెలిపింది. వెస్ట్ బ్యాంక్ ఉగ్రవాద శక్తుల చర్యగా వ్యాఖ్యానించింది.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ


హైదరాబాద్-కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ గురువారం ఆస్పత్రిలో చేరారు. ఉదర సంబంధిత కారణాలతో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో ఆమె అడ్మిట్ అయ్యారు. ప్రస్తుతం సోనియా గాంధీ ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రెగ్యూలర్ చెకప్‌లో భాగంగానే ఆమె ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. సోనియా గాంధీ బాగా కోలుకుంటున్నారని, శుక్రవారం సాయంత్రం నాటికి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిసింది. ప్రత్యేక వైద్యుల బృందం ఆమెను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. కాగా, గత డిసెంబర్‌లో తన 78వ పుట్టినరోజు జరుపుకున్నారు సోనియా గాంధీ. గురువారం సోనియా గాంధీ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించడంతో ఆమెను సర్ గంగారాం ఆస్పత్రికి తరలించారు. పీటీఐ కథనం ప్రకారం.. ప్రస్తుతం సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. 'ఉదర సంబంధిత సమస్య కారణంగా ఆమె ఆసుపత్రిలో చేర్చారు. అయితే, పెద్దగా ఆందోళన చెందాల్సిన విషయం ఏమీ లేదు. శుక్రవారం ఉదయం నాటికి ఆయన



ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. ఆమె డాక్టర్ సమిరాన్ నంది సంరక్షణలో ఉన్నారు' అని సర్ గంగా రామ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. గతంలో అనారోగ్య కారణాల వల్ల 2024 డిసెంబర్ నెలలో కర్ణాటకలోని బెల్గాంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సోనియా గాంధీ హాజరుకాలేదు. గత సెప్టెంబర్ నెలలో కూడా సోనియా గాంధీ అనారోగ్య కారణంగా సర్ గంగారాం ఆస్పత్రిలో చేరారు. ఆ తర్వాత పూర్తిగా కోలుకుని రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. సోనియా గాంధీ చివరిసారిగా ఫిబ్రవరి 13న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బహిరంగంగా కనిపించారు.

# కాళేశ్వరం కమిషన్ గడువు మరో 2 నెలలు పెంపు

హైదరాబాద్-కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది. ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు



తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్లో సమ్మె స్కైరన్- కార్మిక సంఘాల నోటీసు..!





వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి కార్మికులు ఇవాళ షాకిచ్చారు. తాము సమ్మెలోకి దిగుతున్నట్లు పేర్కొంటూ అధికారులకు నోటీసు ఇచ్చారు. మార్చి 7వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపాయి. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు, సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వంటి కారణాలతో కార్మికులు సమ్మెకు దిగుతున్నట్లు తెలుస్తోంది.


## రేవంత్ ప్రభుత్వం మోసం చేసింది: కిషన్‌రెడ్డి

యాదాద్రి: రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇవాళ యాదాద్రిలో కిషన్‌రెడ్డి



పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. అన్నివర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాల్లోనూ బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్నివర్గాల్లోనూ వ్యతిరేకత ఉందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ సర్కారు శుభవార్త



హైదరాబాద్- ప్రభుత్వం గత నాలుగేళ్లలో లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోని ప్రజలకు శుభవార్త చెప్పింది. అనధికార లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించు కునేందుకు తీసుకొచ్చిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్‌పై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. 10శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ప్లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిసేధిత జాబితా లోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవా లని సూచించారు. ఎల్ఆర్ఎస్‌కుసంబంధించి ప్రభుత్వానికి 25.67 లక్షల దరఖాస్తులురావడంగమనార్హం. ప్లాట్లకుసంబంధించినవి25.53లక్షల దరఖాస్తులు ఒడగా, లేఅవుట్ల దరకాస్తులు 0.13 లక్షు ఉన్నాయి.

# తెలంగాణలో మరో చర్లపల్లి రైల్వే స్టేషన్..

హైదరాబాద్- తెలంగాణలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదాద్రికి కనెక్టివిటీ మరింత మెరుగుపడనుంది. ఇక్కడి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే చర్లపల్లి తరహాలో ఇప్పుడున్న వాటి కంటే అదనపు రైలు సర్వీసులు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అమృత్ భారత్ కింద తెలంగాణలో సికింద్రాబాద్ సహా మలక్‌పేట్, మహబూబ్ నగర్, కామారెడ్డి, నిజామాబాద్, మల్కాజ్‌గిరి, ముదేడ్, ఆదిలాబాద్, రామగుండం, కరీంనగర్, మహబూబాబాద్, హైటెక్ సిటీ, హఫీజ్‌పేట్, జహీరాబాద్, తాండూరు, భద్రాచలం



రోడ్, హుప్పుగూడ, యాదాద్రి, ఖాజీపేట్ జంక్షన్, మధిర.. వంటి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం ఇదివరకే నిర్ణయించిన విషయం తెలిసిందే. మొదటి విడతలో ఆయా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుంది. సంబంధిత మంత్రిత్వ శాఖ. దీనికోసం ఒక్కో రైల్వే స్టేషన్‌కు గరిష్ఠంగా 25 కోట్ల రూపాయలను కేటాయించింది కూడా. దీని ఆధారంగా అక్కడి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇందులో భాగంగా యాదాద్రి స్టేషన్ అభివృద్ధికి 24.45 కోట్ల రూపాయలను కేటాయించింది. దీనికి సంబంధించిన పనుల పురోగతిని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేశారు. ప్లాట్ ఫామ్‌పై నిర్మాణంలో ఉన్న షెడ్ల ఫొటోలను పోస్ట్ చేశారు. ఇప్పటిదాకా 38 శాతం పనులు పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ప్లాట్‌ఫామ్ కాలమ్స్ నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ఇక స్టేషన్ భవనం, అదనపు ప్లాట్ ఫామ్‌లు నిర్మాణ దశలో ఉన్నట్లు వివరించారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఇవాళ (గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్



మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటాలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.

# బతుకమ్మ చీరల బకాయిలు పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- **బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు..**
- **ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు బిఆర్ఎస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధమా..**




బలగం టీవీ , సిరిసిల్ల :బతుకమ్మ చీరల బకాయిలు పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని,ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక నాయకులు బీ ఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు తాటిపాముల దామోదర్, పంతం రవి,ఆడెపు భాస్కర్లు మాట్లాడుతూ బిఆర్ ఎస్ నాయకులు పెట్టిన పత్రికా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడిన మాటలను విన్న ఈ ప్రాంత ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.వాస్తవానికి ఎమ్మెల్యే ఎన్నికలకు ముందే బతుకమ్మ చీరల ఉత్పత్తులు పూర్తి అయ్యి, ఆ చీరల పంపిణీ కూడా రాష్ట్రవ్యాప్తంగా జరిగిందని కానీ సిరిసిల్లలో ఉత్పత్తి చేసిన అట్టి చీరలకు ఎటువంటి చెల్లింపులు చేయని ప్రభుత్వం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. చివరిగా ఎన్నికలు రేపు అనగా 20 శాతం బిల్లులు చెల్లించి ఇక్కడి ప్రజలను మోసగించి ఓట్లు రాబట్టుకునే రాజకీయాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. అబద్దాల పునాదులపై మోసపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి 30 .40% కూడా డబ్బులు జమ చేయలేదని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు.స్వతహాగా పవర్లూమ్స్ లేకున్నా 5 మ్యాక్స్ సం ఘాల ద్వారా బతుకమ్మ చీరలు ఉత్పత్తులు చేశాడని అతనికి పూర్తిగా రావాల్సిన మూడు కోట్ల 84 లక్షల 25 వేల రూపాయలకు గాను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నుండి మూడు కోట్ల 45 లక్షల83 వేల రూపాయలను అతని ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 90% డబ్బులను ఇప్పటికే జమ చేయడం జరిగిందని, 10% డబ్బులు మాత్రమే ఇవ్వాల్సి ఉందని, ఇట్టి నిజాలను బయట పెట్టడానికి బీ ఆర్ ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఐక్యవేదికనాయకులు డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమను పూర్తిగా సంక్షోభములోకి నెట్టింది, టిఆర్ఎస్ పార్టీయేనని, ఈ సంక్షోభ నుండి బయట పడడానికి వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అన్ని రంగాల వారు,జేఏసీగా ఏర్పడి అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న క్రమంలో ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ దాక్కున్నాడని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటి 50%విద్యుత్తు రాయితీ సంక్షోభాన్ని సృష్టించి దాని ద్వారా యాజమాన్యాల నుండి డబ్బులు రాబట్టుకునే ప్రయత్నం చేసింది బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో యువరాజుగా వెలిగిన కేటీఆర్ గవిద్యుత్ సమస్య పరిష్కారం కొరకు స్పష్టమైన జీవో ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా సిరిసిల్ల ప్రాంతంలోని వస్త్ర పరిశ్రమలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేస్తూ ఒక్కొక్క సమస్యను పరిష్కారం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.దానిలో భాగంగానే గత ప్రభుత్వం చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తూ గత ప్రభుత్వ బతుకమ్మ చీరల బకాయిలను విడుదల చేయడం జరిగిందని అన్నారు.అదే క్రమంలో యారం డిపోను కూడా ఏర్పాటు చేసి ఇక్కడ చిన్న తరిగితే ఆసాములకు ఆర్థిక పరపుష్టి కలిగే విధంగా మరియు గత ప్రభుత్వం కన్నా ఎక్కువ ప్రభుత్వ ఆర్డర్లను ఇస్తూ ఇక్కడి ప్రాంత కార్మికులకు సంవత్సరకాలం పూర్తిగా ఉపాధి దొరికే విధంగా చర్యలు చేపట్టడంలో భాగంగానే ఇందిరా స్వశక్తి సంఘాల మహిళలకు రెండు చీరలు ఇచ్చే విధంగా ఆర్డర్లు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా బీ ఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలను మానుకోవాలన లేనియెడల ఈ ప్రాంత ప్రజల అగ్రహానికి గురికాక తప్పదని ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు అకారపు రవి, దూడం శంకర్,బూట్ల నవీన్, బండారి అశోక్,నల్ల ప్రదీప్, స్త్రీగాదమైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ సమీ..



బలగంటీవీ,సిరిసిల్ల: సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ సమీ (మౌలానా) బాధ్యతలు స్వీకరించారు. గురువారం సయ్యద్ సమీ (మౌలానా)కి ఎలక్షన్ ఆఫీసర్ ముంతాజ్ బాధ్యతలు అప్పజెప్పారు. సయ్యద్ సమీ మాట్లాడుతూ నా ఎన్నికలు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ఇకపై నా బాధ్యతను నిర్వహిస్తూ అందరి సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సయ్యద్ సలీం, సయ్యద్ యూసుఫ్ , రీనా బాబా, ఖాదర్, రఫీ, అక్రమ్, సోహెల్, ముంతాజ్, మునీర్, మెహమూద్, ఫయాజ్, ముజీబ్, షాదాబ్, అంజద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గెలిపించండి.. పట్టభద్రులకు, నిరుద్యోగులకు సేవలు చేస్తా..

**ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట: నిరుద్యోగులకు, పట్టభద్రులకు సేవలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీలో ఉన్నానని పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం, విద్యార్థులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలలో నామమాత్రపు ఫీజులతో విద్యను అం దించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఇం డిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ ప్రచారం నిర్వహించారు.మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో కరపత్రాలను ఆవి ష్కరించారు. శేఖర్‌రావు మాట్లా డుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ లో పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాడైనా సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రవేట్ పాఠశాలల రాష్ట్ర అధ్యక్షునిగా నాలుగు సంవత్సరాలు పనిచేసి రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలలో మంచి నాణ్య మైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 20 సంవత్సరాల నుండి ట్రస్మా లో ఉం టూ రాష్ట్రంలోని అన్ని ప్రాం తాలను సందర్శించడం జరిగిందన్నారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుడు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపిస్తే, గెలిచాక నిరుద్యోగులకు అన్యాయం చేయకుండా ఉద్యోగాల కోసం ప్రభుత్వంతో పోరాటం చేసి ఉద్యోగాలు వచ్చేలా ఉద్యమాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు తెడ్డు రవి, విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, పీఈటి భరత్ కుమార్, రాకేష్ లు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి జాతర వేడుకల ఉత్సవ కమిటీ ఏర్పాటు...

**-29మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటీ**

బలగంటీవీ , వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజశ్వర స్వామివారి దేవస్థానంలో ఈనెల 25 నుండి 27వరకు జరిగే మహా శివరాత్రి జాతర వేడుకల ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది.ఉత్సవ కమిటీలో 29మంది సభ్యులు ఉండగా వారి పదవీ కాలం 23నుండి 28 వరకు కొనసాగనున్నది. ఉత్సవ కమిటీలో అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకటరమణ,కే.రాజిరెడ్డి,సి.విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్యలక్ష్మీ, కూరగాయల కొమురయ్య,సంద్రగిరి శ్రీనివాస్,నాంపల్లి శ్రీని వాస్, పులి రాంబాబు,తూము సంతోష్, వకులాభరణం శ్రీనివాస్,పిల్లి కనకయ్య, సంగ స్వామి, జగన్మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపల్లి రామస్వామి, కాయతి నాగరాజు,తొట్ల అంజయ్య,ఏనుగు రమేష్ రెడ్డి ,సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం, ఒలిమినేని నిత్యానందరావు, గొట్టే ప్రభా కర్, బుస్సా దశరథం ,తాటికొండ పవన్,ముప్పిడి శ్రీధర్,సుగూరి లక్ష్మి,తోట లహరి లు ఉన్నారు.కమిటీ ఏర్పాటుకు కృషిచేసిన చేసిన ప్రభు త్వ విప్, ఆది శ్రీనివాస్‌కి ఉత్సవ కమిటీ సభ్యులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆరెస్ వైఖరి స్పష్టం చేయాలి..

- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించండి**
- **సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు**



బలగంటీవీ , సిరిసిల్ల : ఏటా కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, కల్పించకపోగా ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడానికి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన బిజెపిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి లౌకిక శక్తులను బలపరచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు గురువారం బి వై నగర్ జిల్లా అమృత్ లాల్ శుక్ల భవన్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజీ విమల అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా స్థాయి సమావేశానికి స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ 11 ఏళ్ల కాలంలో కరీంనగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం పరిధిలో ఒక్క నిరుద్యోగికైనా కేంద్ర ప్రభుత్వం నుండి ఉద్యోగం కల్పించిందా అని ప్రశ్నించారు. బిజెపి అభ్యర్థి పోటీలో పెట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప నిరుద్యోగ సమస్యపై పార్లమెంటులో ఏనాడైనా ప్రస్తావించారా అని ప్రశ్నించారు. తమ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపిని ఓడించకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని వల్లకాడు లాగా మార్చే ప్రమాదం ఉందన్నారు. నిత్య మత కొట్లాటలు జరిగే అవకాశం ఉం దన, ఉపాధి అవకాశాలు ఖాళీ పోస్టుల భర్తీ వంటి సమస్యలు ఏనా డూ బీజేపీకి పట్టింపు లేదని అన్నారు. సిపిఎం నిరుద్యోగుల తరఫున నిరంతరం పోరాడుతుందన్నారు.సామాజిక శక్తులు నేటి యువతరం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రశాంత వాతావరణంలో చూడాలంటే బిజెపిని ఓడించాలన్నారు. సిపిఎం సెక్యులర్ శక్తుల ఐక్యత కోసం కృషి చేస్తుందని మతసామరస్యం వైపు అడుగులు వేస్తుందన్నారు. సిరిసిల్ల జిల్లాలో అసైన్డ్ భూములు ప్రభుత్వానికి అప్పగించిన వాటిని తక్షణమే పేదలకు ఇండ్ల స్థలాల కోసం ప్లాట్లుగా చేసి అర్హులైన నిరుపేదల ందరికి ఇండ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమవుతుందని, దానిని ఆసరా చేసుకుని మతోన్మాద శక్తులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దాగుడుమూతలు పక్కనపెట్టి తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు.బిజెపితో పరోక్ష ఒప్పందాలకు సిద్ధమైతే ప్రజలు బీఆర్ఎస్ ను చీ కొడతారని, రాష్ట్రంలో మతసామరస్యం సెక్యులర్ శక్తుల పరిరక్షణ కోసం బిజెపికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో బీఆర్ఎస్ కూడా కలిసి రావాలని,అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్, గురిజాల శ్రీధర్,మల్లారపు ప్రశాంత్, ఎలిగేటి రాజశేఖర్,శ్రీరాముల రమేష్,చంద్ర శాఖా, కార్యదర్శులు సిరిమల్లె సత్యం నక్క దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో రోడ్డెక్కిన పాడి రైతులు

**అగ్రహారం పాల సీతలీకరణ కేంద్రం సీజ్ చేయడం పట్ల ఆగ్రహం**

బలగం టీవీ ,గంభీరావుపేట: అగ్రహారంలో పాలసీటలీకరణ కేంద్రం సీజ్‌పై గంభీరావుపేట మండల కేంద్రం లో పాల క్యాన్లతో రైతులు రోడ్డెక్కారు. సిద్దిపేట కామా రెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి, రాస్తారోకో చేశారు. కలెక్టర్ తీరుపై మండిపడ్డారు. క్యాన్లలో ఉన్న పాలను రోడ్డుపై పారబోసి నిరసన తెలిపారు. కలెక్టర్, తాసిల్దార్ రావాలంటూ పట్టు పట్టారు. ముఖ్యమంత్రి, కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని రైతులను సమదాయించే ప్రయత్నం చేశారు. అగ్రహారం పాల కేంద్రము సీజ్ చేస్తే మా పాలను ఎక్కడికి తీసుకెళ్లాలంటూ వాదించారు. అగ్రహారం పాల కేంద్రం సీజ్ చేయడంతో పాలు తీసుకెళ్లే వాహనం రాలేదని, పాలు ఎక్కడ అమ్మాలని ఆవేదన వ్యక్తం చేశారు .అధికారులు వచ్చి సమస్య పరిష్కరించే వరకు తాము కదిలేది లేదని భీష్మంచుకున్నారు. రెండు గంటలపాటు నడిరోడ్డు పై ఆందోళన చేయడంతో వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి. ప్రయాణికుల ఇబ్బందుల దృశ్య రైతులు తాత్కాలికంగా ఆందోళన విరమిస్తున్నట్టు ప్రకటించారు.

# సోషల్ మీడియాలో రోత పుట్టించే రాతలు రాస్తే చూస్తూ ఊరుకోం..




- **ప్రభుత్వం అధికారులకు అండగా ఉంటుంది..**
- **చిరు వ్యాపారస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**
- **ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

బలగంటీవీ, సిరిసిల్ల : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన భూభాగోతాలు, డబల్ బెడ్ రూమ్ లలో అవినీతి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బరితెగించి ముందుకు పోతుందనడనికి నిదర్శనం వారూ మానసిక ఆనందం పొందడానికి సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టింగులేనని అన్నారు. రోత పుట్టించే రాతలు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు బిఆర్ఎస్ వారు చేస్తున్నారని,సిరిసిల్ల బిఆర్ఎస్ భవన్ కబ్జాకు గురైన ప్రాంతం నుండి ఐఏఎస్ అధికారిని పట్టుకొని అనరానీ మాటలు అన్న రోజు మేము తీవ్రంగా ఖండించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ ల సంఘాలు కేటీఆర్ ను వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరికలు జారీచేసిన వారి ఆలోచన విధానంలో మార్పు రాలేదని అన్నారు.రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా దుబాయ్ కేంద్రంగా నడపబడుతున్న కొన్ని సోషల్ మీడియాల అకౌంట్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై అనేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ చట్టాన్ని సంరక్షిస్తే వారిపై నిందలు వేస్తున్నారని,గత ప్రభుత్వం హయంలో సుమారు వెయ్యి ఎకరాల పైన ప్రభుత్వ భూములు కబ్జాలు చేశారని,నేను పట్నంలో కబ్జా చేస్తా మీరు పల్లెలో కబ్జా చేయండి అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉందని అన్నారు.కబ్జా చేసిన భూభాగోతాలు వెలికి తీసి, చట్టాన్ని కాపాడే విధంగా ప్రభుత్వమిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే మీకు కంట్లో నాలసయ్యాడని భావించి వారు కబ్జా చేసిన భూములను ప్రభుత్వానికి వెళ్ళిపోతాయని భావిస్తూ కలెక్టర్ వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తున్నారని, ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. టెలిఫోన్ ట్యాపింగ్ చెసి జడ్జిలు, సినిమా తారలు, భార్యాభర్తలు మాట్లాడుకున్న మాటలు విన్నారే ఇదైనా మీ సంస్కృతి,అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టడం జరిగిందని అన్నారు.సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారులను ట్రోల్ చేయొద్దని మీ కార్యకర్తలకు చెప్పాల్సింది పోయి,కేటీఆర్ ట్విట్టర్లో ట్వీట్ చేస్తున్నారని,స్వయానా కలెక్టర్ నా పైన ఎలాంటి కేసు లేదని ప్రకటించిన, కేసులు ఉన్నాయన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఎలక్షన్ కోడ్ అమలులో ఉండి రాజకీయ నాయకుల ఫోటోలు, శిలాఫలకాలు ముసుగు వేస్తారన్న సంగతి మీకు కూడా తెలియదా,మీ బొమ్మలతో ప్రభుత్వల స్థలంలో కట్టిన టీ స్టాల్ లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని చెప్పడం తప్ప అని ప్రశ్నించారు. ఎవరి ఉపాధి పోగొట్టాలని ఆలోచన మాకు లేదని,చిరు వ్యాపారులకు మేము వ్యతిరేకం కాదని అన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ నేను లెక్కపెడుతున్న,రాసి పెడుతున్న, అసెంబ్లీలో కూర్చుని రాస్తున్న అనడం చూస్తుంటే ఏమనాలో అర్థం కావడం లేదని,ఒకరేమో బ్లాక్ బుక్ అని, ఒకరు రెడ్ బుక్ అని కొత్తగా పింక్ బుక్ అంటున్నారని అన్నారు.ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో రాజకీయ నాయకుల ఫోటోలు ఉండరాదని నియమనిబంధన చెప్తుంటే కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.మేము ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని కోరుతున్నామని, కలెక్టర్ ను టార్గెట్ చేస్తూ రోత పుట్టించే రాతలు రాస్తే భవిష్యత్తులో చూస్తూ ఊరుకోమని అన్నారు.భూ కబ్జా చేసిన వారు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవినీతి చేసిన వారు , రోడ్లు వేసి బిల్లు తీసుకొని మళ్ళీ రెండోసారి బిల్లు తీసుకున్న వారు స్వచ్ఛందంగా తిరిగి ప్రభుత్వ సొమ్మును ఇచ్చేయాలని అన్నారు.ప్రభుత్వ అధికారుల మనోధైర్యం కోల్పోయేలా మీరు చేసే ప్రయత్నాన్ని చూస్తూ ఊరుకోమని అన్నారు.

# సీజ్ చేసిన పాలశీతలీకరణ కేంద్రాన్ని మళ్లీ ప్రారంభించండి..

- **వేలాది మంది రైతులు ఈ సెంటర్ పై ఆధారపడ్డారు..**
- **సిరిసిల్ల కలెక్టర్ ను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



బలగం టీవీ , సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలోని కరీంనగర్ పాల శీతలీకరణ కేంద్రాన్ని అధికారులు సీజ్ చేయడం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఈ అంశం తన దృష్టికి వచ్చిన వెంటనే సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఫోన్ చేసి ఆరా తీశారు. ఫైర్ సేఫ్టీ సహా శీతలీకరణ కేంద్రానికి సంబంధించి సరైన అనుమతులు లేకపోవడంతో కరీంనగర్ పాల శీతలీకరణ కేంద్రం మూసివేసినట్లు కలెక్టర్ బదులిచ్చారు. సిరిసిల్ల జిల్లాలోని వేలాది మంది రైతులు కరీంనగర్ డెయిరీకి నిత్యం పాలు సరఫరా చేస్తారని, సీజ్ చేయడంతో రైతులు రోడ్డున పడే పరిస్థితి ఉందని ఈ సందర్భంగా బండి సంజయ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా శీతలీకరణ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫైర్ సేఫ్టీసహా ఇతర అనుమతులకు సంబంధించి నిబంధనలు పాటించేలా నిర్ణీత గడువు విధించాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతుల శ్రేయస్సు దృష్ట్యా సీజ్ చేసిన కరీంనగర్ పాల శీతలీకరణ కేంద్రంను తెరిపిస్తానని పేర్కొన్నారు.

# ఆ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్-ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని అధికారులకు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలను షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ప్రచారం చేయాలన్నారు. షార్ట్ ఫిల్మ్స్ కు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మించాలని ఆదేశించారు. మధ్యతరగతి ప్రజలకు ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్లు నిర్మించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. డిజిటల్ భూసర్వేకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడాలని సూచించారు. ప్రభుత్వ ఆఫీసు భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మరోవైపు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్బీసీ, డిండి, పాలమూరు–రంగారెడ్డి పనుల్లో జాప్యం సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రాజెక్టుల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలన్నారు. నీటి నిల్వల పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌కు పవన్ కళ్యాణ్ భారీ విరాళం



హైదరాబాద్- తలసేమియా బాధితులకు సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్‌ఆ ధ్వర్యంలో 'యుఫోరియా' పేరుతో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ విజయవాడలో నిర్వహించిన మ్యూజిక్ కన్సర్ట్ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి సాదరంగా స్వాగతించారు. ఇంది రాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 'యూఫోరియా మ్యూజికల్ నైట్' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. నారా భువనేశ్వరి అంటే తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. కష్టాలు, ఒడుదుడుకుల్లోనూ చెక్కు చెదరకుండా బలమైన సంకల్పంతో ఉన్న ఆమెను దగ్గర నుంచి చూశానని అన్నారు. అలాంటి వ్యక్తి ఎన్టీఆర్ ట్రస్ట్ నేతృత్వంలో తలసేమియా బాధితుల కోసం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నివేశన స్థలాల కోసం భూములు కేటాయించాలి



మార్కాపురం, ఫిబ్రవరి 15 : నియోజకవర్గంలో ఇళ్లులేని నిరుపేదలకు నివే శన స్థలాలు మంజూరు చేసేందుకు భూమి లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మార్కాపురం మున్సిపాలిటిలో సీసీరోడ్లు, డ్రైన్ల కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపిందన్నారు. నిధులు త్వరగా మంజూరయ్యేలా చర్యలు తీసుకో వాలని కోరారు. మార్కాపురం నియో జకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జేసీ గోపాలకృష్ణ హామీ ఇచ్చారు.

15వ వార్డులో పర్యటన.. మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 15వ వార్డు పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ముఖ్యంగా వార్డు పరిధిలో సీసీ రహదారులు, డ్రైన్‌లు నిర్మించాలన్నారు. పింఛన్లు మంజూరు చేయాలని ఎక్కువ మంది ఎమ్మెల్యేకు తెలి పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మౌలాలి, కొప్పుల శ్రీని వాసులు, కౌన్సిలర్ నాలి కొండయ్య తది తరులు పాల్గొన్నారు. ప్రభుత్వం,ం, ప్రజలు అందరూ కలిసి సమష్టిగా కృషి చేస్తేనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కల సాకారమవుతుందని ఎమ్మె ల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శని వారం 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా శనివారం పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక 15వ వార్డులో జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ముందుగా మున్సిపాలిటీ ద్వారా ప్రతి ఇంటికి మూడు రకాల చెత్తలను వేసేందుకు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు. వార్డు పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలుచోట్ల మురికి కాలువల్లో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి స్వయంగా కాలువల్లో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బత్తుల చెన్నకేశవులు, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, కౌన్సిలర్ నాలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ టిన్స్‌పై బాపూజీ బొమ్మ.. రష్యా కంపెనీ నిర్వాకం

న్యూఢిల్లీ: రష్యాకు చెందిన ఒక బ్రూవరీ కంపెనీ చేసిన నిర్వాకం సంచలనమైంది. ఆ కంపెనీ




తమ బీర్ టిన్స్ పై భారత జాతిపిత మహాత్మాగాంధీ ఫోటోను ముద్రించింది. 'మహాత్మ జి' అనే లేబుల్ దీనిపై ఉంది. రష్యా బ్రాండ్ రీవార్ట్ ఈ బీర్లను తయారు చేస్తోంది. ఇందుకు సంబం ధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో రావడంతో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నేత, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నందిని సత్పతి మనుమడు సుపర్ణో సత్పతి దీనిపై సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ, రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిని దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్లాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. "మోదీజీ... మీ మిత్రుడైన రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతిన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్లం డి. గాంధీజీ పేరుతో రష్యా రీవార్ట్ కంపెనీ బీర్లు అమ్ముతోంది" అని సుపర్ణో సత్పతి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్‌పై వెంటనే స్పందనలు వ్యక్తమవుతున్నాయి. గాంధీని అవమాన పరచేలా రష్యా బీర్ కంపెనీ చర్య ఉందంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య తమను దిగ్భ్రాంతికి గురిచేసిం దని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఒక నెటిజన్ మండిపడ్డాడు. "గాంధీ పేరును వాడుకోవడం ఆపండి..ఆల్కహాల్ బొమ్మతో అమ్ముకోండి" అని మరో యూజర్ ఘాటుగా వ్యాఖ్యా నించాడు. 2019లోనూ ఇజ్రాయెల్‌కు చెందిన ఒక కంపెనీ మద్యం బాటిళ్లపై గాంధీజీ బొమ్మను ముద్రించడం వివాదమైంది. ఇజ్రాయెల్ 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ కంపెనీ ఈ చర్యకు పాల్పడింది. ఈ అంశం భారత పార్లమెంటు ముందుకు రావడం, రాజ్యసభ సభ్యులు తీవ్రఆందోళన వ్యక్తంచేయడంతోసదరు సంస్థ ఆ తర్వాత భారత ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది.

## ఆ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్!

(మొదటి పేజీ తరువాయి)..

డిప్యటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలను షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ప్రచారం చేయాలన్నారు. షార్ట్ ఫిల్మ్స్ కు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తోందని డిప్యటీ సీఎం భట్టి తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మించాలని ఆదేశించారు. మధ్యతరగతి ప్రజలకు ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్‌ఐజీ ఇళ్లు నిర్మించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. డిజిటల్ భూసర్వేకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడాలని సూచించారు. ప్రభుత్వ ఆఫీసు భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయాలని డిప్యటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మరోవైపు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్బీసీ, డిండి, పాలమూరు-రంగారెడ్డి పనుల్లో జాప్యం సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రాజెక్టుల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలన్నారు. నీటి నిల్వల పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# గాజా కాల్పుల విరమణ ఒప్పందం..

### మరో ముగ్గురు బందీలు విడుదల



హైదరాబాద్-గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం హమాస్ శనివారం ముగ్గురు ఇజ్రాయెల్ బందీలను విడుదల చేసింది. హమాస్ వారిని రెడ్ క్రాస్ ఏజెన్సీకి అప్పగించింది. ఆ ఏజెన్సీ వారిని ఇజ్రాయెల్ కు తీసుకెళ్లింది. విడుదలైన బందీలలో అలెగ్జాండర్ ట్రోఫనోవ్ (29 ఏళ్ల రష్యన్-ఇజ్రాయెల్), యైర్ హార్న్ (46 ఏళ్ల అర్జెంటీనా-ఇజ్రాయెల్), సాగుయ్ డెకెల్-చెన్ (36 ఏళ్ల అమెరికన్-ఇజ్రాయెల్) ఉన్నారు. ఈ ముగ్గురికి బదులుగా ఇజ్రాయెల్ 369 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. హమాస్ అదుపులో మొత్తం 76 మంది ఇజ్రాయెల్ బందీలు ఉండగా.. వారిలో ముగ్గురు బందీలను విడుదల చేసిన తర్వాత 73 మంది బందీలు అలాగే ఉన్నారు. ఇప్పటివరకు 21 మంది విడుదల ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో హమాస్, ఇజ్రాయెల్ ల మధ్య గాజా కాల్పుల విరమణ ఒప్పందం గత నెలలో అమలులోకి వచ్చింది. ఇందులో భాగంగో హమాస్ తమ మద్ద బందీగా ఉన్న 94 మంది బందీల్లో 33 మంది బందీలను విడుదల చేయనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనాకు చెందిన వారికి జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది. జనవరి 19న ప్రారంభమైన ఈ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా.. హమాస్ 21 బందీలను విడుదల చేయగా.. ఇజ్రాయెల్ 766 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. గడువుల ప్రకారం ఖైదీల మార్పిడితో సహా ఒప్పందాన్ని అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని హమాస్ తెలిపింది. బందీలను విడుదల చేయబోమని బెదిరించిన హమాస్ సోమవారం రోజున హమాస్ శనివారం నాడు బందీలను విడుదల చేయబోమని ప్రకటిం చింది. ఈ క్రమంలో కాల్పుల విరమణ ఒప్పందంపై పలు ప్రశ్నలు తలెత్తాయి. గాజాకు సహాయం చేయకుండా ఇజ్రాయెల్ అడ్డుకుంటోందని పాలస్తీనా సంస్థలు ఆరోపించాయి. అయితే ఇజ్రాయెల్ దానిని ఖండించింది. హమాస్ ప్రకటన తర్వాత శనివారం నాటికి గాజాలో బందీలుగా ఉన్న వారిని విడుదల చేయడంలో హమాస్ విఫలమైతే గందరగోళం ఏర్పడుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు హమాస్ శనివారం మధ్యాహ్నం నాటికి గాజాలోని బందీలను విడుదల చేయకపోతే ఇజ్రాయెల్ తిరిగి తీవ్ర పోరాటాన్నిప్రారంభిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా హెచ్చరికలు జారీ చేశారు. హమాస్ దాడి తర్వాతే యుద్ధం ప్రారంభం 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్ పై దాడి చేసి, 251 మంది బందీలను పట్టుకుని, దాదాపు 1200 మందిని చంపిన తర్వాత యుద్ధం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 48,239 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజాలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల వల్ల గాజాలోని మూడింట రెండు వంతుల భవనాలు దెబ్బతిన్నాయని లేదా ధ్వంసమయ్యాయని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది.

## ప్రేమలో పడిన ఐదుగురు పిల్లల తల్లి.. ప్రేమికుల రోజున భర్త సూసైడ్




హైదరాబాద్-బీహార్ లోని ముంగేర్ లో అలాంటి ఘటనే వెలుగులోకి వచ్చింది. పెళ్లి అయిన 14 ఏళ్ల తర్వాత ఐదుగురు పిల్లల తల్లి ప్రేమలో పడింది. తట్టుకోలేక భర్త ప్రేమికుల రోజునే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ముంగేర్ లోని ఖాసిం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మృతుడి భార్య అదే గ్రామానికి చెందిన యువకుడితో సంబంధం పెట్టుకున్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాసిం బజార్ పీఎస్ పరిధిలోని హజ్రత్ గంజ్ లోని ఓ గల్లీలో అర్మాన్(35) తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అర్మాన్ 14 ఏళ్ల క్రితం రుక్సానా బేగంను వివాహం చేసుకున్నాడు. వారికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. భార్యకు అదే గ్రామానికి చెందిన ఓ పాల వ్యాపారితో కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం ఉంది. షబ్-ఎ-బరాత్(ఫిబ్రవరి 14) రాత్రి అర్మాన్ తన భార్య మరొక వ్యక్తితో ఫోన్ లో మాట్లాడుతుండడం చూశాడు. ఆ తర్వాత వారిద్దరి మధ్య పెద్ద గొడవ జరిగింది. కోపంతో భార్య తన పుట్టింటికి వెళ్లిపోయింది. శుక్రవారం రాత్రి తీవ్ర నిరాశకు గురైన మహ్మద్ అర్మాన్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తండ్రి మృతితో ఐదుగురు పిల్లలు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. సమాచారం అందిన వెంటనే భార్య కూడా ఆస్పత్రికి చేరుకుంది. కానీ ఆ భార్య కూడా షాక్ కు గురైంది. తన భార్య చేసిన ద్రోహం, మానసిక హింసతో అర్మాన్ విసిగిపోయాడని మృతుడి సోదరుడు ఫర్మాన్ చెప్పాడు. పోలీసులు కుటుంబ సభ్యులను విడివిడిగా విచారిస్తున్నారు. ఖాసిం బజార్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ రూబీకాంత్ కచ్ఛప్ మాట్లాడుతూ.. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ముంగేర్ లోని సదర్ ఆస్పత్రికి పంపినట్లు వెల్లడించారు. ఈ కేసులో పోలీసులు విచారణ చేపడుతున్నారని ఆయన చెప్పారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

## రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట..

### స్పృహ కోల్పోయిన మహిళలు, పలువురికి గాయాలు

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. భారీ సంఖ్యలో ప్రయాణికులు తరలిరావడంతో ప్లాట్‌ఫాం నెంబర్ 14 , 15లో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మహిళలు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. మరో 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.స్పృహ కోల్పోయిన మహిళలకు సీపీఆర్ చేసి సమీపంలోని ఆస్పత్రులకు తరలితంచారు. ఇతర గాయపడిన ప్రయాణికులను కూడా ఆస్పత్రులకు తరలితంచి చికిత్స అందిస్తున్నారు. కాగా, ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున ప్రయాణికులు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు రావడంతోనే తొక్కిసలాట చోటు చేసుకుందని తెలుస్తోంది. ఈ తొక్కిసలాట ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అయితే, రైల్వే అధికారులు మాత్రం ఎలాంటి తొక్కిసలాట జరగలేదని చెబుతున్నారు.టికెట్లు లేని ప్రయాణికులు ఒక్కసారిగా రావడమే ఇందుకు కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు రైల్వే అధికారులు, ఢిల్లీ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్‌లు ర్వైు స్టేషన్ వద్దకు చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించాయి. ఈ ఘటన నేపథ్యంలో రైల్వే స్టేషన్‌కు భారీగా పోలీసులు చేరుకున్నారు. టికెట్లు లేకుండా ప్రయాణికులు ఎలా వచ్చారో తెలుసుకునేందుకు దర్యాప్తు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.



## తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై బండి సంజయ్ కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)..



చేశారన్నారు. ప్రధాని మోడీపై సీఎం రేవంత్ చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందన్నారు బండి సంజయ్. ఎందుకంటే.. 1994లో గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోడీ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. . ఈ విషయాన్ని రేవంత్ మర్చిపోయారని మండిపడ్డారు. మోడీ కులంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ కులానికి చెందినవారు? ఆయన మతం ఏంటో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీతోపాటు ఆయన కులం, మతం కూడా సీఎంకి తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తాత ఫీరోజ్ జహంగీర్ అని అన్నారు. హిందూ సంప్రదాయంలో కులం తండ్రి ద్వారా వస్తుందున్నారు బండి సంజయ్. ఇప్పుడు ఎవరు చట్టపరంగా మతం మార్చుకున్నారో అనే చర్చ చేయాలనుకుంటే.. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా 10 జన్‌పథ్ నుంచి ప్రారంభించాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంత దృష్టి మరలించాలని ప్రయత్నించినా.. అది పనిచేయదన్నారు. ఇప్పటికే బీజేపీ తరపున తమ నిర్ణయం చెప్పామన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని.. అలాంటి ప్రయత్నం చేస్తే అడ్డుకుంటామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## దైవ దర్శనానికి వెళ్తొస్తూ తిరిగిరాని లోకాలకు..!





పెళ్లకూరు, ఫిబ్రవరి 15 : తమిళనాడు, ఏపీలో పుణ్యక్షేత్రాల సందర్శనకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఆగి ఉన్న మినీ లారీని వీరి కారు ఢీకొంది. పెళ్లకూరు మండలం దొడ్లవారిమిట్ట వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో హైదరాబాదుకు చెందిన దంపతులు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. తెలంగాణ రాష్ట్రం వరంగల్ ప్రాంతానికి చెందిన గన్ను మాధవకృష్ణ(48)కు, పోకల సరితా సుమంగళి(43)తో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగరీత్యా విదేశాలకు వెళ్లిన వీరు పదేళ్ల పాటు అక్కడే ఉంటూ.. హైదరాబాద్‌లోని ఆంజనేయనగర్ కాలనీ, రోడ్డు నెం బర్5, బోడుప్పల్ ప్రాంతంలో ఇంటిని నిర్మించుకున్నారు. వీరి కు మారుడు నిషాంత్ చదువు కోసం అయిదేళ్ల క్రితం హైదరా బాదుకు వచ్చారు. డెలాయిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మాధవకృష్ణ, టెక్ మహీంద్రలో సరితా సుమంగళిలో పనిచేస్తున్నారు. బుధ వారం పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని తిరువణ్ణామలైలో గిరి ప్రదక్షణకు వీరిద్దరూ వచ్చారు. శనివారం ఉదయం తిరుమల వేంకటేశ్వ రస్వామిని.. అనంతరం శ్రీకాళహస్తిలో వాయు లింగేశ్వరుడిని దర్శించుకుని ఇంటికి బయలుదేరారు. మధ్యా హ్నం సమయానికి వీరి కారు.. పెళ్లకూరు మండలం దొడ్లవారిమిట్ట వద్దకు చేరింది. ఆ సమయంలో కారు నడుపు తున్న మాధవకృష్ణ అలసి కునుకు తీశాడో ఏమో కానీ జాతీయ రహదారి రోడ్డు మార్జిన్‌లో నిలిపి ఉన్న మినీ లారీని వీరి కారు ఢీకొంది. లారీ కిందకు దూసుకెళ్లడంతో బెలూన్లు ఓపెన్ అయినా ముందు సీట్లో ఉన్న దంపతులు దుర్మణం చెందారు. ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సాయంతో ట్రాక్టర్‌కు తాడు కట్టి అతికష్టం మీద కారును బయటకులాగారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వాస్ప త్రికి తరలించారు. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, రూరల్ సీఐ సంగమేశ్వరరావు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అక్కడ లారీ ఆపడానికి కారణం గురించి డ్రైవర్‌ను అడిగారు. రహదారి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పరిమిత వేగంతో ప్రయాణించాలని డీఎస్పీ సూచించారు.

**అమ్మమ్మ వారించడంతో..** మాధవ కృష్ణ, సరితా సుమంగళి దంపతులు ఎక్కడకి వెళ్లినా తమ కుమారుడు నిషాంత్‌ను వెంట తీసుకెళ్లేవారు. ఇలా వెళ్లిన ప్రతిసారి అతడు అనారోగ్యానికి గురయ్యేవాడు. తిరువణ్ణామలైకి కూడా నిషాంత్‌ను తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించగా.. అతడి అమ్మమ్మ, తాతయ్య వారించారు. దీంతో కుమారుడి వద్ద వారిని ఉంచి.. వీరిద్దరే వచ్చారు. దీంతో అతిపెద్ద ప్రమాదం నుంచి నిషాంత్ బయటపడ్డాడు. తల్లిదండ్రుల మృతితో అనాథగా మారాడు.

# థమన్‌కి బాలయ్య ఖరీదైన సర్ప్రైజ్!



మన టాలీవుడ్ లో ఉన్నటు వంటి సెన్సేషనల్ సంగీత దర్శకుల్లో మ్యాడ్ బీట్స్ అందించే సంగీత దర్శకుడు థమన్ కూడా ఒకరు. మరి థమన్ కి నట సింహం బాలకృష్ణకి ఒక సెపరేట్ ట్రాక్ కూడా తెలుగు సినిమాలో ఉందని చెప్పాలి. "డిక్టేటర్" సినిమా నుంచి ఇపుడు "డాకు మహారాజ్" వరకు కూడా బాలయ్య అంటే పూనకా లు ఇచ్చే మ్యూజిక్‌ని తాను అందించాడని అంతా అంటుంటారు. మరి తన సినిమాలతో ఇలా ఓ రేంజ్ లో లేపుతూ వచ్చిన థమన్ కి బాలయ్య ఒక ఖరీదైన గిఫ్ట్ ని సర్ప్రైజ్ గా అందించారు. కార్స్ బ్రాండ్ లో లగ్జరీ కార్లని తయారు చేసే పోర్స్ బ్రాండ్ నుంచి ఒక బ్రాండ్ న్యూ కార్ ని థమన్ కోసం బాలయ్య నేడు ప్రత్యేకంగా బహుమానంగా ఇవ్వడం జరిగింది. దీనితో ఈ విజువల్స్ ఇపుడు సోషల్ మీడియాలో సినీ వర్గాల్లో వైరల్ గా మారాయి. ఇక బాలయ్య థమన్ ల కాంబినేషన్ లో అఖండ పార్ట్ 2 వస్తుంది. ఈ సినిమా మ్యూజిక్ కోసం కూడా చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# విజయ్ "కింగ్డమ్"కి సెన్సేషనల్ బిజినెస్!



మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా దర్శ కు డు గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో చేస్తున్న భారీ చిత్రం "కింగ్డమ్" కోసం అందరికీ తెలిసిందే. రీసెంట్ గానే వచ్చిన టైటిల్ టీజర్‌తో ఓ రేంజ్‌లో హైప్‌ని ఈ సినిమా సొంతం చేసుకోగా ఈచిత్రంతో విజయ్‌మాస్ కంబ్యాక్ కొడతాడు అని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ఈ సినిమాకి ముందు విజ య్ నుంచి రెండు ఫ్లాప్స్ పడినప్ప టికీ సాలిడ్ బిజినెస్ జరుగుతు న్నట్టుగా ఇపుడు తెలుస్తు ంది.ఇలా కిం గ్డమ్ సినిమాకి యూఎస్ మార్కెట్ లో తన గత సినిమా ది ఫ్యామిలీ స్టార్ కి మించి బిజినెస్ జరి గినట్టుగా తెలుస్తుంది. మరి ఇలా కింగ్డమ్ కి ఏకంగా 2 మిలియన్ కి పైగానే అక్కడ బిజినెస్ జరిగినట్టుగా తెలుస్తుంది.దీనితో ఈసినిమా పట్ల ఉన్న హైప్ ఏలెవెల్లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# వరల్డ్ వైడ్ గట్టి ఓపెనింగ్స్ అందుకున్న "ఛావా"



లేటెస్ట్ గా బాలీవుడ్ సినిమా దగ్గర భారీ అంచనాలు నడుమ రిలీజ్‌కి వచ్చిన సినిమా ఏదన్నా ఉంది అంటే అది విక్కీ కౌశల్ అలాగే రష్మిక మందన్నా కలయికలో దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ సినిమా శివాజీ మహారాజ్ తనయుడు పోరాట యోధుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కించబడిందని తెలిసిందే.మరి మొదటి నుంచి కూడా సాలిడ్ హైప్ ఉన్న ఈ సినిమా ఈ వైలెంటైన్స్ డే నాడు వరల్డ్ వైడ్ సాలిడ్ ఓపెనింగ్స్ అందుకున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. మరి ఒక్క ఇండియా వైడ్ గా 33 కోట్లకి పైగా నెట్ వసూళ్లు అందుకున్న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 50 కోట్లకి పైగా గ్రాస్ అందుకున్నట్టుగా మేకర్స్ తెలిపారు. దీనితో బాలీవుడ్ నుంచి మరో 50 కోట్ల ఓపెనింగ్స్ అందుకున్న సినిమాగా ఇది నిలిచింది అని చెప్పాలి. మరి ఈ వీకెండ్ లో వసూళ్లు ఏ రేంజ్‌లో ఉంటాయో చూడాలి.


# ఆర్ఆర్ఆర్ బ్యూటీతో నాగ్ అశ్విన్ మూవీ..?



టాలీవుడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో ప్రభాస్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండనుండటంతో కల్కి సీక్వెల్ చిత్రం ఎప్పుడెప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.అయితే ఇప్పుడు నాగ్ అశ్విన్ ఆర్ఆర్ఆర్ బ్యూటీ ఆలియా భట్‌తో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆలియా భట్‌కు ఓ స్టోరీలైన్ చెప్పాడని.. ఆమె ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. కల్కి సీక్వెల్ మూవీ ప్రారంభం కావడానికి సమయం పడుతుండటంతో నాగ్ అశ్విన్ ఈ నిర్ణయం తీసుకున్నాడట.ఇక ఈ సినిమాతో ఆలియా భట్ మరోసారి తన సత్తా చాటేందుకు సిద్ధమవుతుందట. మరి ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.

# 'గేమ్ ఛేంజర్' లానే RC16లో కూడా సాలిడ్ ఎపిసోడ్?







గ్లోబల్ స్టార్ చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా గేమ్ ఛేంజర్ కోసం అందరికీ తెలిసిందే. అయితే %===% లాం టి గ్లోబల్ హిట్ తర్వాత తన నుంచి సోలోగా వచ్చిన ఈ సినిమా విఫలం అయ్యింది. ఇక ఈ సినిమా తర్వాత అంచనాలు అన్నీ ఈ దర్శకుడు బుచ్చిబాబు సానాతో చేస్తున్న తన 16వ సినిమా మీదే ఉన్నాయి. అయితే ఈ సినిమాపై సాలిడ్ బజ్ ఇపుడు వినిపిస్తోంది.దీనితో గేమ్ ఛేంజర్ తరహాలోనే సాలిడ్ ఎపిసోడ్ ఒకటి చరణ్ 16లో కూడా ఉంటుంది అని టాక్. మరి గేమ్ ఛేంజర్ ఫలితం ఎలా ఉన్నా సినిమాలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. ఆ ఎపిసోడ్ ఇంకా ఎక్కువ ఉన్నా బాగుణ్ణు అని కూడా చాలా మంది అనుకున్నారు. మరి ఇప్పుడు బుచ్చిబాబు సినిమాలో కూడా మంచి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ చరణ్ పై ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే సినిమాలో సే ఎపిసోడ్ కూడా చాలా బాగా వస్తుంది అన్నట్టు కూడా టాక్. మరి ఈ భారీ ప్రాజెక్ట్ లో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి.

# ఎట్టకేలకు అల్లుడి కోరిక తీర్చిన చిరు.. అభిమానులకు పండగే

టాలీవుడ్‌లో హీరోల్లో ప్రతి ఒక్కరూ చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకోవాలని, డైరెక్టర్లు అయితే ఆయనతో ఒక సినిమా అయినా డైరెక్ట్ చేయాలనుకుంటారు. అలా ఎదురుచూసే వాళ్లు లెక్కలేనంత మంది ఉంటారు. ఆ క్యూలైన్‌లో మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కూడా ఉన్నాడు. బ్రో సినిమాతో పవన్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్న ఆయన మెగాస్టార్ చిరంజీవితోనూ స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఎప్పటి నుంచో కలలు కంటున్నాడు. ఇప్పటికీ అతని కల నెరవేరబోతోంది. ఎట్టకేలకు చిరంజీవి సినిమాలో నటించే అవకాశం సాయి దుర్గ తేజ్ అందుకున్నారు. మామా అల్లుళ్ళు ఇద్దరూ కలిసి సిల్వర్ స్క్రీన్ మీద సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే షూటింగ్ కూడా మొదలైంది. అయితే, ఇక్కడ ఒక చిన్న ట్విస్ట్ ఉంది. సాయి దుర్గా తేజ్ ఫుల్ లెంగ్త్ రోల్ చేయడం లేదు. అతిథి పాత్రలో సందడి చేయబోతున్నారు. చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ఓ అతిథి పాత్రలో తేజ్ చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో మామా అల్లుళ్ల మీద సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. వచ్చే వారం కూడా మూడు నాలుగు రోజులు చిత్రీకరణ చేయనున్నారని తెలిసింది. చిరంజీవి మీద శోభిత మాస్టర్ కొరియోగ్రఫీలో ఇంట్రడక్షన్ సాంగ్ తీస్తున్నారు. బహుశా... ఆ పాటలో మామా అల్లుళ్ళు సందడి చేసే అవకాశం ఉంది. 'విశ్వంభర'లో చిరంజీవి సరసన త్రిష, ఆషికా రంగనాథ్ నటిస్తున్నారు. ఇషా చావ్లా, సురభి, రమ్య పసుపులేటి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. యువి క్రియేషన్స్ పతాకం మీద విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. వేసవిలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక సాయితేజ్ విషయానికి వస్తే ప్రస్తు తం రోహిత్ కేపీని దర్శకుడిగా పరిచయం చేస్తూ 'సంబరాల యేటి గట్టు' సినిమా చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రానికి ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన వచ్చింది

# 'విశ్వంభర' ఆగమనం మరింత ఆలస్యం..?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చిరంజీవి నుంచి వస్తున్న ఈ సోషియో ఫాంటసీ మూవీతో మెగాస్టార్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విజయాన్ని అందుకు ంటాడా అని అందరూ ఆతృతగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాను దర్శకుడు వశిష్ఠ డైరెక్ట్ చేస్తున్నాడు.అయితే, ఈ సినిమాను తొలుత సంక్రాంతి 2025 కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ, సినిమా వర్క్ ఇంకా పూర్తి కాకపోవ డం, 'గేమ్ ఛేంజర్' మూవీ రిలీజ్ కారణంతో 'విశ్వంభర' రిలీజ్ వాయిదా వేశారు. దీంతో ఈ సినిమాను వేసవి కానుకగా రిలీజ్ చేస్తామంటూ మేకర్స్ చెప్పుకొచ్చారు. కానీ, ఇప్పుడు ఈ మూవీ రిలీజ్ మరింత ఆలస్యం కాను న్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన వీఎఫ్ ఎక్స్ పనులు ఆలస్యం అవుతుండటం దీనికి కారణంగా తెలుస్తోంది. వీఎఫ్ఎక్స్ అవుట్‌పుట్ ఆశించిన మీర లేకపో వడంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందట. అటు ఈ చిత్ర నిర్మాతలు ఈ మూవీకి సంబంధించిన డిజిటల్ రైట్స్ ను వీలైనంత ఫ్యాన్సీ రేటుకు విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కారణా లతో 'విశ్వంభర' అనుకున్న సమయం కంటే ఎక్కువ ఆలస్యం అవుతుంది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తోంది.

# జగన్ పాటతో అవకాశాలు కోల్పోయా,

## సింగర్ మంగ్లీ షాకింగ్..!



హైదరాబాద్-టాలీవుడ్ సింగర్ మంగ్లీ తాజాగా ఏపీలో మరోసారి వార్తల్లోకి వచ్చారు. దీనికి ప్రధాన కారణం కేంద్రమంత్రి, శ్రీకాకుళం టీడీపీ ఎంపీ అయిన కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి అరసవిల్లి సూర్యదేవాలయానికి దర్శనానికి వెళ్లడమే. వైసీపీతో సన్నిహిత సంబంధాలు ఉన్న మంగ్లీని ఇలా తమ ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అరసవిల్లి దేవాలయానికి వెంటబెట్టుకుని తీసుకెళ్లడాన్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి. వెంటనే సోషల్ మీడియాలో విమర్శలకు దిగాయి. దీనిపై అటు రామ్మోహన్ నాయుడు కానీ, సింగర్ మంగ్లీ కానీ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడంతో ఈ విమర్శల జడి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సింగర్ మంగ్లీ ఇవాళ స్పందించారు. ఈ మేరకు ఏపీలో రాజకీయ పార్టీలతో తన సంబంధాలపై బహిరంగ లేఖ రాశారు. ఇందులో ఆమె తాజా పరిణామాల్ని సైతం ప్రస్తావించారు. తద్వారా రాజకీయ పార్టీలతో తన ఫ్యూచర్ రిలేషన్స్ ఎలా ఉండబోతున్నాయో తేల్చేశారు. దేవుడి కార్యక్రమానికి వెళ్తే తనపై నిందలేయడం అన్యాయమంటూ ఇవాళ మంగ్లీ ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు. ఇందులో ఆమె.. 2019 ఎన్నికలకు ముందు తనను కొందరు సంప్రదిస్తే వైసీపీకి పాట పాడినట్లు తెలిపారు. అయినా ఇతర పార్టీలకు చెందిన నాయకుల్ని తాను ఒక్క మాట కూడా అనలేదన్నారు. వైసీపీతో పాటు ఇతర పార్టీల నాయకులకు కూడా తాను పాటలు పాడానని, అయినా వైసీపీకి పాడిన పాట వల్ల ఎన్నో అవకాశాలు కోల్పోయానని, అవమానాలు కూడా ఎదుర్కొన్నట్లు తెలిపారు. తన పాట ప్రతీ ఇంట్లో పండగ కావాలి కానీ పార్టీల పాట కాకూడదనేది తన అభిప్రాయం అన్నారు. గత ఎన్నికల్లో తాను ఏ పార్టీకి పాడలేదని మంగ్లీ గుర్తుచేశారు. చంద్రబాబు కోసం పాట పాడనని ఎప్పుడూ చెప్పలేదని, రాజకీయ లబ్ది కోసం తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉన్న వ్యక్తి ఆయన అన్నారు. తనకు ఎలాంటి రాజకీయ అభిమతాలు, పక్షపాతాలు లేవని మంగ్లీ తెలిపారు. తాను ఏ పార్టీకి ప్రచార కార్యకర్తను కానన్నారు. కళాకారిణిగా తనకు పాటే ముఖ్యమని, కాబట్టి తన పాటకు రాజ కీయ రంగులు పులమొద్దని కోరారు. ఏ రాజకీ య పార్టీతో తనకు సంబంధాలు లేవన్నారు.

## గ్లోబల్ స్టార్ తో "కిల్" దర్శకుడు భారీ ప్రాజెక్ట్.. క్లారిటీ ఇదే



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా గేమ్ ఛేంజర్ అనుకున్న రేంజ్ సక్సెస్ కాలేదు. అయితే ఈ సినిమా తర్వాత ఇక అంచనాలు అన్నీ మిగతా సినిమాలు మీ దనేఉండగా వీటిలో బాలీవుడ్ సెన్సేషనల్ హిట్ చిత్రం "కిల్" దర్శకుడు నిఖిల్ నగేష్ భట్ తో ఒక భారీ ఫాంటసీ సినిమా చేస్తున్నాడు అంటూ పలు రూమర్స్ ఓ రేంజ్ లో స్ప్రెడ్ అయ్యాయి.మరి ఈ ఊహించని కలయికపై ఓ రేంజ్ హైప్ కూడా నమోదు కాగా ఇపుడు ఈ ప్రాజెక్ట్ పై క్లారిటీ బయటికి వచ్చింది. బాలీవుడ్ హంగామాతో మాట్లాడిన ఈ టాలెంటెడ్ దర్శకుడు ఈరూమర్స్ పై క్లారిటీ ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాం టి నిజంలేదనితను తేల్చేశారు.సోగ్లోబల్ స్టార్, కిల్ దర్శకుడు కాంబినేషన్ అనేది ఇపుడు అవాస్తవం అని చెప్పక తప్పదు.